## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

కోడేరు, అక్టోబర్ 28 : మండల కేంద్రానికి చెందిన యాపచెట్టు బాల స్వామి కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు జగదీశ్వర్‌రావులు శనివారం క్వింటా బియ్యం అంద జేశారు. శనివారం రోజు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అంద జేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీశైలం, వెంకటస్వామి, యూత్ నాయకులు రాజు, ధర్మేశ్, కొమిరే రాజు, లాలు, లిటిల్ సోల్జర్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## 30న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

కోడేరు, అక్టోబర్ 28 : ఈ నెల 30న మండలస్థాయి ఆత్మీయసమ్మేళనం కోడేరులో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ శనివారం తెలిపారు. ఈ సమ్మేళనానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు అవుతారని ఆయన వివరించారు. కావున మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు..

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 28 : మండలంలోని యాపట్లతండా, మారేడు మాన్‌దిన్నె తండా, సాతాపూర్ తదితర గ్రామాల్లో శనివారం ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించి సారా, బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. అక్రమంగా సారా కాస్తున్న వ్యక్తులను పట్టుకొని వారిపై కేసులను నమోదు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు పరమేశ్వర్ ఉన్నారు.

## అనుమతి లేకుండా మీటింగ్ పెట్టిన కాంగ్రెస్ నాయకులపై కేసునమోదు

కొల్లాపూర్, అక్టోబర్ 28 : ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని ఎస్ఎం ఫంక్షన్ హాల్‌లో అనుమతి లేకుండా మీటింగ్ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులపై స్థానిక పోలీసులు కేసునమోదు చేసినట్లు ఎస్సై బీవీ రమణ తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఎటువంటి అనుమతి లేకుండా మీటింగ్ నిర్వహించారని ఎఫ్ఎస్‌టీ బృందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## టీజేఏసీ కన్వీనర్ రామస్వామి ఆకస్మిక మృతి

కొల్లాపూర్, అక్టోబర్ 28 : తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు, రిటైర్డు వెటర్నరీ అసిస్టెంట్, కొల్లాపూర్ తాలూకా రాజకీయ జేఏసీ కన్వీనర్ కంటె రామస్వామి (65)శనివారం ఉదయం ఆకస్మికంగా మృతిచెందారు. కొల్లాపూర్‌లో తనఇంట్లో దసరా పండుగ రోజున ప్రమాదవశాత్తున కింద పడడంతో హైదరాబాద్ గాంధీ దవాఖానలో కుటుంబీకులు తరలించారు. చికిత్సపొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచినట్లు తెలిపారు.

## సింగవట్నం క్రాస్ రోడ్డు వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు

కొల్లాపూర్, అక్టోబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొల్లాపూర్ పట్టణానికి ఉన్న ప్రధాన రహదారుల జంక్షన్ సింగవట్నం క్రాస్ రోడ్డు వద్ద శనివారం పోలీస్‌చెక్‌పోస్ట్‌ను స్థానిక సీఐ యాలాద్రి, ఎస్సై బీవీ రమణ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. ఇటు వనపర్తి నుంచి,అటు నాగర్‌కర్నూల్ నుంచి వచ్చే వివిధ వాహనాలను స్థానిక పోలీసుల సహాయంతో ప్రత్యేక పోలీసులు క్షుణంగా తనిఖీలు చేపడుతున్నారు. అయితే నామినేషన్ వేసే ప్రక్రియ నవంబర్ 3వ తేదీన ప్రారంభంకానుండడంతో పోలీసులు, ఎన్నికల అధికారులు పకడ్బందీగా చర్యలను చేపట్టారు.

## బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోవురాజు నియామకం

పెంట్లవెల్లి, అక్టోబర్ 28 : మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల కేంద్రానికి చెందిన గోవురాజు నియమిస్తూ శనివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని గోవురాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ..కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ గుర్తింపు ఇస్తదన్నారు. అనంతరం గోవురాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాద్యతలు అప్ప జేప్పిన ఎమ్మెల్యే బీరంకు రుణపడి ఉంటానాన్నారు. అదే విదంగా ఎంపీపీ ఉమామహేశ్వరి, జెడ్పీటీసీ చిట్టేమ్మకు, ఎంపీటీసీ సుమలత,మండల నాయకులు రాజేశ్,సురేందర్‌గౌడ్,మతీన్ పోతుల వేంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి

పాన్‌గల్, అక్టోబర్ 28 : శాసనసభ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎస్సై వేణు కోరారు. శనివారం మండలకేంద్రంలో పోలీసులు, కేంద్రబలగాల సిబ్బందితో పోలీస్‌మార్చ్ కవాతు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై వేణు మాట్లాడుతూ మండలంలో సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దబుష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రాంచందర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీరంను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే సతీమణి బీరం విజయమ్మ


చిన్నంబావి, అక్టోబర్ 28 : కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి బీరం విజయమ్మ అన్నారు. శనివారం మండలంలోని మియాపూర్ గ్రామంలో ఆమె పర్యటించారు. ముందుగా సత్తెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి బొడ్డెమ్మ ఆడారు. అనంతరం గ్రామస్తులను గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరంను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గత పాలకులు చెయ్యలేని అభివృద్ధిని ఐదేండ్లలోనే నియోజకవర్గంలో చేసి చూపిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు.అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతున్న బీరం హర్షవర్దన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలన్నారు. ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నాడని గుర్తుచేశారు. అనంతరం ఆమెను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, సర్పంచులు శ్రీధర్ రెడ్డి, మధు, శివమ్మ, ఎంపీటీసీ మౌలాలి, ఉపసర్పంచ్ పుల్లారెడ్డి , బీఆర్ఎస్ నాయకులు చిన్నారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గోపాల్‌నాయుడు, సుధాకర్‌రెడ్డి, శివుడు, భాస్కర్, నాగరాజు, నారాయణనాయక్ తదితరులు ఉన్నారు.

### జైకొట్టిన గిరిజన యువకులు

కొల్లాపూర్, అక్టోబర్ 28 : నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా గిరిజన యువకులు జైకొట్టారు.కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామ కాంగ్రెస్ నాయకుడు దేశావత్ వెంకట్‌నాయక్‌తో పాటు మరో ఆరుగురు గిరిజన యువకులు శనివారం ఉదయం హైదరాబాద్‌లో క్యాంప్ కార్యాలయంలో నార్లాపూర్ ఎంపీటీసీ పాండునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. .కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న యువనేత ఎమ్మెల్యే బీరంకే తమ మద్దతంటూ అందుకే తాము బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు పేర్కొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

కొల్లాపూర్, అక్టోబర్ 28 : పెద్దకొత్తపల్లి మండలం యాపట్ల గ్రామానికి చెందిన శివశంకర్ ప్రమాదవశాత్తున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శనివారం సాయంత్రం యాపట్లలో ఇంటికి వెళ్లి శివశంకర్ మృతదేహంపై ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్‌రెడ్డి పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణగౌడ్, ఉపసర్పంచ్ అజయ్ తదితరులున్నారు.



ఎమ్మెల్యే బీరం సతీమణి విజయమ్మను సన్మానిస్తున్న గ్రామస్తులు

### పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అమలుతీరును గడపగడపకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్‌పార్టీ నూతన కార్యాలయాన్ని బీఆర్ఎస్ నాయకులు రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జెడ్పీకోఆప్షన్ మెంబర్ ఎండీ మునిరొద్దీన్ ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇటీవల ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచేందుకు చేయూతనందించిన అఖండ మెజార్టీతో గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేయాలని కోరారు. సమావేశంలో రైతుబంధు మండల కన్వీనర్ వెంకటయ్యనాయుడు,మండలకోఆప్షన్ మెంబర్ హాలీంపాష, ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, సుబ్బయ్య యాదవ్, సర్పంచులు వెంకయ్య యాదవ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వాల్మీకి

- ఎల్లూరులో వాల్మీకి విగ్రహా ప్రతిష్ఠాలో ఎమ్మెల్యే బీరం
- ఘనంగా వాల్మీకి జయంతి

కొల్లాపూర్, అక్టోబర్ 28 : మానవతా విలువలతో ఉన్నతమైన ఆదర్శాలను బోధించే రామాయణ మహాకావ్య నిలిచి,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆదికవి వాల్మీకి మహర్షి అని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని ఎల్లూరు గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహా ప్రతిష్ఠా కార్యక్రమంలో ఎమ్మెల్యే బీరం హాజరయ్యారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాకప్పి సన్మానించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌చంద్రశేఖర్‌శెట్టితో పాటు వాల్మీకి నాయకులు శశికాంత్,ప్రసాద్‌నాయుడు, సీపీనాయుడు,గోవర్దన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చక్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దకొత్తపల్లిలో...

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 28 : మండలంలోని వావిళ్ళబావి గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని వాల్మీకి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు వాల్మీకిని ఆదర్శం తీసుకోవాలని ఆయన సూచించారు. మానవతా విలువలను ఆదర్శంగా రామాయణంలో రాసిన మహానుభావుడు వాల్మీకిని ఆయన పేర్కొన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి సోదరులకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవుని తిరుమలాపూర్ గ్రామంలో మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేశ్‌రావు, నాగరాజు సర్పంచ్ భాగ్యమ్మ పాల్గొన్నారు.



కొల్లాపూర్ : ఎల్లూరులో వాల్మీకి విగ్రహా ప్రతిష్ఠలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నిర్వాహకులు



బెక్కెంలో వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్న సంఘం నాయకులు

### చిన్నంబావిలో...

చిన్నంబావి, అక్టోబర్ 28 : మండలంలోని ఆయా గ్రామాల్లో, మండలకేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలను సంఘం నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ రామాయణం అడుగడుగునా మనకు భోదిస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ, గోపాల్‌నాయుడు, సుధాకర్‌నాయుడు, ఉమేశ్ ఉన్నారు.

### పాన్‌గల్‌లో..

పాన్‌గల్,అక్టోబర్28 ;మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, వాల్మీకిసంఘం రాష్ట్రనాయకులు రఘుపతినాయుడు, రైతుబంధు మండల కన్వీనర్ వెంకటయ్యనాయుడు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రామాయణ రచించడంతోపాటు ఆదర్శాలను బోధించిన మహానీయుడు వాల్మీకి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వాల్మీకి సంఘం నాయకులు ఉన్నారు.